# ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి

## పునరుత్పాదక విద్యుత్ కొనుగోలు బాధ్యత (పునరుత్పాదక ఎనర్జీ (విద్యుత్తు)/ పునరుత్పాదక ఎనర్జీ సర్టిఫికెట్ల కొనుగోలు ద్వారా అమలు పరచుట) నిబంధనలు, 2012

**2012 లో 1వ నిబంధన**

**(ఆంధ్రప్రదేశ్ అసాధారణ రాజపత్రము 2వ భాగములో మార్చి 21, 2012 న ప్రచురించబడినది)**

కేంద్ర విద్యుత్ చట్టము, 2003 లోని 61, 66, 86 (1) (ఇ) మరియు 181వ పరిచ్ఛేదము (సెక్షను)ల ద్వారా లభించిన అధికారములను మరియు ఈ విషయములో వీలు కలిగించే అన్ని ఇతర అధికారములను వినియోగించుచూ, ప్రజాభిప్రాయము కొరకు ముసాయిదా నిబంధనను ముందుగా ప్రచురించిన మీదటనూ, ది.12.1.2012న బహిరంగ విచారణ నిర్వహించిన మీదటనూ, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి, పునరుత్పాదక విద్యుత్ కొనుగోలు బాధ్యతను నిర్దేశించుట కొరకు మరియు దానిని పునరుత్పాదక ఎనర్జీ/పునరుత్పాదక ఎనర్జీ సర్టిఫికెట్ల కొనుగోలు ద్వారా అమలు పరచుట కొరకు ఈ క్రింది నిబంధనలను జారీ చేయడమైనది:

**1. <u>సంగ్రహ నామము, ప్రారంభము:</u>**

(i) ఈ నిబంధనలను ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి పునరుత్పాదక విద్యుత్ కొనుగోలు బాధ్యత (పునరుత్పాదక ఎనర్జీ/పునరుత్పాదక ఎనర్జీ సర్టిఫికెట్ల కొనుగోలు ద్వారా అమలుపరచుట) నిబంధనలు, 2012 అని పిలువవచ్చును.

(ii) ఈ నిబంధనలు 2012 ఏప్రియల్ 1వ తేదీ నుండి అమలులోనికి వచ్చును.

(iii) ఈ నిబంధనలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతటికీ వర్తించును.

## 2. నిర్వచనములు, అర్థాన్వయము:

ఈ నిబంధనలలో సందర్భమును బట్టి వేరే అర్థము ఉన్ననే తప్ప;

(ఏ) "చట్టము" అనగా కేంద్ర విద్యుత్ చట్టము, 2003 (2003 లో 36వ చట్టము) అని అర్థము;

(బి) "కేంద్ర ఏజెన్సీ" అనగా జాతీయ విద్యుత్ విడుదల కేంద్రము (ఎన్.ఎల్.డి.సి.) ని నిర్వహించుచున్న ఏజెన్సీ లేక కేంద్ర మండలి ఆయా సమయములయందు నియమించునట్టి ఇతర ఏజెన్సీ అని అర్థము;

(సి) "కేంద్ర మండలి" అనగా చట్టములోని 76వ పరిచ్ఛేధపు ఉప పరిచ్ఛేధము (1) లో పేర్కొన్న కేంద్ర విద్యుత్ నియంత్రణ మండలి అని అర్థము;

(డి) "సర్టిఫికెట్టు" అనగా కేంద్ర విద్యుత్ నియంత్రణ మండలి (పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి కొరకు పునరుత్పాదక విద్యుత్ సర్టిఫికెట్టు గుర్తింపు మరియు జారీ కొరకు నిబంధనలు మరియు షరతులు) నిబంధనలు, 2010 లో ఆయా సమయములయందు సవరించబడిన విధంగా నిర్దేశించిన నిబంధనల క్రింద మరియు దానిలో నిర్దేశించు కార్య విధానము ప్రకారము కేంద్ర ఏజెన్సీ జారీ చేసిన పునరుత్పాదక విద్యుత్ సర్టిఫికెట్టు (ఆర్.ఇ.సి.) అని అర్థము;

(ఇ) "మండలి" అనగా చట్టము యొక్క 82వ పరిచ్ఛేధపు ఉప పరిచ్ఛేధము (1) లో పేర్కొన్నట్లుగా ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి అని అర్థము;

(ఎఫ్) "కనిష్ట ధర" అనగా కేంద్ర విద్యుత్ నియంత్రణ మండలి (పునరుత్పాదక విద్యుత్ ఉత్పాదన కొరకు పునరుత్పాదక విద్యుత్ సర్టిఫికెట్టు గుర్తింపు మరియు జారీ కొరకు నిబంధనలు మరియు షరతులు) నిబంధనలు, 2010 ప్రకారం ఆయా సమయములయందు సవరించబడిన విధంగా, విద్యుత్ క్రయ విక్రయ కేంద్రములో సర్టిఫికెట్టును ఏ ధర వద్ద మరియు ఏ ధరకు పైన క్రయ విక్రయాలు జరుపవచ్చునో కేంద్ర విద్యుత్ నియంత్రణ మండలి నిర్ధారించిన కనీస ధర అని అర్థము;

(జి) “ఒప్పుకొనదగిన ధర” అనగా కేంద్ర విద్యుత్ నియంత్రణ మండలి (పునరుత్పాదక విద్యుత్ ఉత్పాదన కొరకు పునరుత్పాదక విద్యుత్ సర్టిఫికెట్టు గుర్తింపు మరియు జారీ కొరకు నిబంధనలు మరియు షరతులు) నిబంధనలు, 2010 ప్రకారం, ఆయా సమయములయందు సవరించబడిన విధంగా, విద్యుత్ క్రయ విక్రయాల కేంద్రంలో సర్టిఫికెట్టును ఎంత ధర లోపల క్రయ విక్రయాలు జరుపవచ్చునో కేంద్ర విద్యుత్ నియంత్రణ మండలి నిర్ధారించిన గరిష్ట ధర అని అర్ధము;

(హెచ్) “ఎమ్.ఎన్.ఆర్.ఇ.” అనగా నూతన మరియు పునరుత్పాదక విద్యుత్ మంత్రిత్వ శాఖ అని అర్ధము;

(ఐ) “బాధ్యత కలిగిన సంస్థ” (ఆబ్లిగేటెడు ఎంటిటీ) అనగా ఈ నిబంధనలోని 3వ ఖండము ప్రకారం పునరుత్పాదక విద్యుత్ కొనుగోలుకు బాధ్యత వహించవలసిన సంస్థ అని అర్ధము;

(జె) “ఓపెన్ యాక్సెస్ వినియోగదారుడు” అనగా చట్టము యొక్క 42వ పరిచ్ఛేధపు ఉప పరిచ్ఛేధము (2) క్రింద ఓపెన్ యాక్సెస్ ను పొందుచున్న వినియోగదారుడు అని అర్ధము;

(కె) “విద్యుత్ కొనుగోలు సమీకరణ ధర” అనగా పంపిణీ అనుమతిదారుడు గత సంవత్సరంలో, ద్రవ రూప ఇంధన ఆధారిత కొనుగోళ్ళు మినహాయించి, ధీర్ఘకాలిక విద్యుత్ సరఫరాదార్లందరి నుండి కొనుగోలు చేసిన విద్యుత్తు యొక్క విలువ ఆధారిత సగటు సమీకరణ ధర అని అర్ధము;

అట్టి విద్యుత్ కొనుగోలు సమీకరణ ధరను నిర్ధారించుటలో వ్యాపారస్తుల నుండి కొనుగోళ్లను, స్వల్పకాలిక కొనుగోళ్లను మరియు పునరుత్పాదక వనరులనుండి కొనుగోళ్లను లెక్కలోనికి తీసుకొనరాదు.

(ఎల్) “విద్యుత్ క్రయ విక్రయ కేంద్రము” అనగా కేంద్రమండలి జారీ చేసిన ఉత్తరువుల ప్రకారం విద్యుత్ క్రయ విక్రయాలను నిర్వహించు కేంద్రము అని అర్ధము;

(ఎమ్) "పునరుత్పాదక విద్యుత్ వనరులు" అనగా సహ ఉత్పాదన (చెరుకు పిప్పి వంటి విద్యుత్ పునరుత్పాదక వనరుల నుండి), మిని హైడల్, పురపాలక వ్యర్ధాలు, పారిశ్రామిక వ్యర్ధాలు, బయోమాస్, పవన, సౌర, జీవ ఇంధన సహఉత్పాదన, జియోథర్మల్, టైడల్ మరియు ఎమ్.ఎన్.ఆర్.ఇ. గుర్తింపు పొందిన లేక ఆమోదించిన ఇతర వనరులు వంటి పునరుత్పాదక వనరులు అని అర్ధము;

(ఎన్) "రాష్ట్ర ఏజెన్సీ" అనగా చట్టము యొక్క పరిచ్ఛేదము 2(66) క్రింద నిర్వచించబడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ విడుదల కేంద్రము లేక ఈ నిబంధనల క్రింద పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టులను గుర్తించుట మరియు నమోదు కొరకు సిఫారసు చేయుట కొరకై విధులను చేపట్టుటకు ఏజెన్సీగా వ్యవహరించుటకై ఈ నిబంధనలలోని ఖండము (5.4) క్రింద మండలి నియమించిన ఏజెన్సీ అని అర్ధము;

(ఓ) "సంవత్సరము" అనగా ఆర్థిక సంవత్సరము అని అర్ధము;

(పి) "ఆర్.పి.పి.ఓ. అనగా ఈ నిబంధనలలోని ఖండము(3) ప్రకారం నిర్దేశించబడిన పునరుత్పాదక విద్యుత్ కొనుగోలు బాధ్యత అని అర్ధము;

(క్యు) "ఆర్.ఇ.ఎస్.సి.ఓ." అనగా గ్రామీణ విద్యుత్ సరఫరా సహకార సంఘము అని అర్ధము.

ఈ నిబంధనలలో ఉపయోగించబడి కాని నిర్వచింపబడని పదములు, పదబంధములు, చట్టములోగాని లేక కేంద్రమండలి జారీ చేసిన నిబంధనలలోగాని లేక మండలి జారీ చేసిన ఇతర నిబంధనలలోగాని నిర్వచించబడినట్లయితే, చట్టములో, లేక కేంద్ర మండలి జారీ చేసిన నిబంధనలలో లేక మండలి జారీ చేసిన ఇతర నిబంధనలలో వాటికి తెలుపబడిన అర్ధములనే కలిగి యుండును.

## 3. <u>పునరుత్పాదక విద్యుత్ కొనుగోలు బాధ్యత:</u>

3.1 ప్రతి పంపిణీ అనుమతిదారుడు, వివిధ పునరుత్పాదక వనరుల విద్యుత్ కొరకు మండలి నిర్ధారించిన సాధారణ ట్యారిఫ్ ధరలకు పునరుత్పాదక విద్యుత్ వనరుల

నుండి విద్యుత్తును కొనుగోలు చేయవలెను. వివిధ రకములైన పునరుత్పాదక విద్యుత్ వనరులనుండి విద్యుత్తును కొనుగోలు చేయునప్పుడు, 2012-13 నుండి 2016-17 వరకూ ప్రతీ సంవత్సరంలోని విద్యుత్ వినియోగంలో 5% నకు తగ్గకుండా విద్యుత్తును కొనుగోలు చేయవలెను. (ప్రతి సంవత్సరము క్యాలండరు సంవత్సరంలో ఏప్రియల్ 1వ తేదీ నుండి ప్రారంభమై తదుపరి సంవత్సరం మార్చి 31వ తేదీతో ముగియును). అయితే, కేంద్ర విద్యుత్ నియంత్రణ మండలి (పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి కొరకు పునరుత్పాదక విద్యుత్ సర్టిఫికెట్టు గుర్తింపు మరియు జారీ కొరకు నిబంధనలు మరియు షరతులు) నిబంధనలు, 2010 ప్రకారం ఆయా సమయములయందు సవరించబడిన విధంగా జారీ చేయబడిన పునరుత్పాదక విద్యుత్ సర్టిఫికెట్లను కొనుగోలు చేయుటను కూడా పునరుత్పాదక విద్యుత్ కొనుగోలు బాధ్యత (ఆర్.పి.పి.ఓ.) ను నెరవేర్చినట్లుగా భావించవలెను:

అయితే, పైన తెలిపిన 5% పునరుత్పాదక విద్యుత్ కొనుగోలు బాధ్యత (ఆర్.పి.పి.ఓ.) లో కనీసం 0.25% సౌర విద్యుత్ ఉత్పాదన నుండి సేకరించవలెను;

అయితే, బాధ్యత కలిగిన సంస్థ పునరుత్పాదక విద్యుత్తు కొనుగోలు బాధ్యతను సర్టిఫికెట్ల కొనుగోలు ద్వారా నెరవేర్చిన సందర్భంలో, సౌర విద్యుత్ వనరు నుండి విద్యుత్తును కొనుగోలు చేయవలసిన బాధ్యతను సౌర సర్టిఫికెట్లను కొనుగోలు చేయుట ద్వారా మాత్రమే నెరవేర్చవచ్చును. సౌర విద్యుత్తు కాకుండా ఇతర పునరుత్పాదక విద్యుత్ వనరుల నుండి కొనుగోలు చేయవలసిన బాధ్యతను సౌర సర్టిఫికెట్లు కాకుండా ఇతర సర్టిఫికెట్లను కొనుగోలు చేయుట ద్వారా నెరవేర్చవచ్చును.

అంతేకాక, పునరుత్పాదక విద్యుత్ కొనుగోలు బాధ్యతను నెరవేర్చుటలో, సంబంధిత బాధ్యత కలిగిన సంస్థ ఇంతకు ముందే పునరుత్పాదక విద్యుత్ వనరు నుండి కొనుగోలు చేసిన యెడల, అది ఇందులో చేరియుండును.

అంతేకాక, పంపిణీ అనుమతిదారుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని ఇతర పంపిణీ అనుమతిదారులనుండి చేసిన పునరుత్పాదక విద్యుత్ కొనుగోలును కూడా అట్టి అనుమతిదారుడు నెరవేర్చవలసిన పునరుత్పాదక విద్యుత్ కొనుగోలు బాధ్యత (ఆర్.పి.పి.ఓ.) ను లెక్కించుటలో పరిగణనలోనికి తీసుకొనవలెను.

అంతేకాక, ఈ నిబంధనల నిమిత్తము గ్రామీణ విద్యుత్ సరఫరా సహకార సంఘము(ఆర్.ఇ.ఎస్.సి.ఓ.) యొక్క వినియోగమును, పంపిణీ అనుమతిదారుని వినియోగమును లెక్కించుటలో పరిగణన లోనికి తీసుకొనవలెను. ఆర్.ఇ.ఎస్.సి.ఓ. లపై ప్రత్యేకంగా పునరుత్పాదక విద్యుత్ కొనుగోలు బాధ్యత ఉండదు.

అంతేకాక, పునరుత్పాదక విద్యుత్ వనరుల నుండి కొనుగోలు కొరకు పంపిణీ అనుమతిదారులు ఇంతకు ముందే కుదుర్చుకొని, మండలిచే అనుమతిపొందిన విద్యుత్ కొనుగోలు ఒప్పందముల ప్రకారం జరిగిన విద్యుత్ కొనుగోళ్ళు, అట్టి ఒప్పందముల క్రింద మొత్తము కొనుగోళ్ళు పైన నిర్దేశించిన శాతము కంటే మించినప్పటికినీ, వాటి ప్రస్తుత కాల పరిమితి ముగియు వరకూ కొనసాగవలెను.

అంతేకాక, మండలి, తనకు తానుగాగాని లేక రాష్ట్ర ఏజెన్సీ సిఫారసుపై గాని లేక బాధ్యత కలిగిన సంస్థ (లు) లేక అర్హమైన సంస్థ (లు) నుండి అందిన దరఖాస్తుపై గాని, ఏదేని సంవత్సరమునకు పైన తెలిపిన లక్ష్యముల శాతమును తాము సముచితమని భావించునట్లుగా సవరించవచ్చును.

3.2 ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోని ప్రతి ఓపెన్ యాక్సెస్ వినియోగదారుడూ తన వాడకం నిమిత్తం 2012-13 నుండి 2016-17 వరకు ప్రతి సంవత్సరం కొనుగోలు చేయు విద్యుత్తులో వివిధ రకములైన పునరుత్పాదక విద్యుత్ వనరుల నుండి 5% నకు తగ్గకుండా విద్యుత్తును కొనుగోలు చేయవలెను.(ప్రతి సంవత్సరమూ

క్యాలండరు సంవత్సరంలో ఏప్రియల్ 1వ తేదీ నుండి ప్రారంభమై తదుపరి సంవత్సరం మార్చి 31వ తేదీతో ముగియును). అయితే, కేంద్ర విద్యుత్ నియంత్రణ మండలి (పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి కొరకు పునరుత్పాదక విద్యుత్ సర్టిఫికెట్టు గుర్తింపు మరియు జారీ కొరకు నిబంధనలు మరియు షరతులు) నిబంధనలు, 2010 ప్రకారం ఆయా సమయములయందు సవరించబడిన విధంగా జారీ చేయబడిన పునరుత్పాదక విద్యుత్ సర్టిఫికెట్లను కొనుగోలు చేయుట కూడా పునరుత్పాదక విద్యుత్ కొనుగోలు బాధ్యత (ఆర్.పి.పి.ఓ.) ను నెరవేర్చినట్లుగా భావించవలెను:

అయితే, పైన తెలిపిన 5% పునరుత్పాదక విద్యుత్ కొనుగోలు బాధ్యతను సర్టిఫికెట్ల కొనుగోలు ద్వారా నెరవేర్చిన సందర్భంలో, సౌర విద్యుత్ వనరు నుండి విద్యుత్తును కొనుగోలు చేయవలసిన బాధ్యతను సౌర సర్టిఫికెట్లను కొనుగోలు చేయుట ద్వారా మాత్రమే నెరవేర్చవచ్చును. సౌర విద్యుత్ కాకుండా ఇతర పునరుత్పాదక విద్యుత్ వనరుల నుండి కొనుగోలు చేయవలసిన బాధ్యతను సౌర సర్టిఫికెట్లు కాకుండా ఇతర సర్టిఫికెట్లను కొనుగోలు చేయుట ద్వారా నెరవేర్చవచ్చును.

అంతేకాక, పునరుత్పాదక విద్యుత్ కొనుగోలు బాధ్యతను నెరవేర్చుటలో, సంబంధిత బాధ్యత కలిగిన సంస్థ ఇంతకు ముందే పునరుత్పాదక విద్యుత్ వనరుల నుండి కొనుగోలు చేయుచున్న యెడల, అది ఇందులో చేరియుండును.

అంతేకాక, మండలి, తనకు తానుగా గాని లేక రాష్ట్ర ఏజెన్సీ సిఫారసుపై గాని లేక బాధ్యత కలిగిన సంస్థ(లు) లేక అర్హమైన సంస్థ( ల) నుండి అందిన దరఖాస్తుపై గాని, ఏదేని సంవత్సరమునకు పైన తెలిపిన లక్ష్యముల శాతమును తాము సముచితమని భావించునట్లుగా సవరించవచ్చును.

3.3 సొంతంగా ఒక మె.వా. సామర్థ్యం కలిగిన క్యాప్టివ్ ఉత్పాదన ప్లాంటును కలిగి యున్న ప్రతి వినియోగదారుడు, కేంద్ర విద్యుత్ నియంత్రణ మండలి

(పునరుత్పాదక విద్యుత్ ఉత్పాదన కొరకు పునరుత్పాదక విద్యుత్ సర్టిఫికెట్టు గుర్తింపు మరియు జారీ కొరకు నిబంధనలు మరియు షరతులు) నిబంధనలు, 2010, ఆయా సమయాలలో సవరించబడినట్లుగా, 2012-13 నుండి 2016-17 వరకూ ప్రతి సంవత్సరములో తన విద్యుత్తు వినియోగములో 5% కంటే తక్కువ కాని మొత్తమునకు సమానమైన పునరుత్పాదన విద్యుత్ సర్టిఫికెట్లను కొనుగోలు చేయవలెను.(ప్రతి సంవత్సరమూ క్యాలండరు సంవత్సరములో ఏప్రియల్ 1వ తేదీతో ప్రారంభమై తదుపరి సంవత్సరము మార్చి 31వ తేదీతో ముగియును). అయితే, పునరుత్పాదక విద్యుత్ వనరుల నుండి చేసిన కొనుగోలును కూడా ఇందులో నిర్దేశించిన పునరుత్పాదక విద్యుత్ కొనుగోలు బాధ్యత (ఆర్.పి.పి.ఓ.) ను నెరవేర్చినట్లుగా భావించవలెను:

అయితే, పైన తెలిపిన 5% పునరుత్పాదక విద్యుత్ కొనుగోలు బాధ్యత (ఆర్.పి.పి.ఓ.)లో కనీసం 0.25% సౌర విద్యుత్తు ఉత్పాదన నుండి సేకరించవలెను.

అయితే, బాధ్యత కలిగిన సంస్థ పునరుత్పాదక విద్యుత్తు కొనుగోలు బాధ్యతను సర్టిఫికెట్ల కొనుగోలు ద్వారా నెరవేర్చిన సందర్భంలో, సౌర విద్యుత్తు వనరు నుండి విద్యుత్తును కొనుగోలు చేయవలసిన బాధ్యతను సౌర సర్టిఫికెట్లను కొనుగోలు చేయుట ద్వారా మాత్రమే నెరవేర్చవచ్చును. సౌర విద్యుత్తు కాకుండా ఇతర పునరుత్పాదక విద్యుత్ వనరులనుండి కొనుగోలు చేయవలసిన బాధ్యతను సౌర సర్టిఫికెట్లు కాకుండా ఇతర సర్టిఫికెట్లను కొనుగోలు చేయుట ద్వారా నెరవేర్చవచ్చును.

అంతేకాక, పునరుత్పాదక విద్యుత్ కొనుగోలు బాధ్యతను నెరవేర్చుటలో, సంబంధిత బాధ్యత కలిగిన సంస్థ ఇంతకు ముందే పునరుత్పాదక విద్యుత్ వనరు నుండి కొనుగోలు చేయుచున్న యెడల, అది ఇందులో చేరియుండును.

అంతేకాక, మండలి, తనకు తానుగా గాని లేక రాష్ట్ర ఏజెన్సీ సిఫారసుపై గాని లేక బాధ్యత కలిగిన సంస్థ( లు) లేక అర్హమైన సంస్థ(ల) నుండి అందిన దరఖాస్తుపై గాని ఏదేని సంవత్సరమునకు పైన తెలిపిన లక్ష్యముల శాతమును తాము సముచితమని భావించునట్లుగా సవరించవచ్చును.

## 4. కేంద్ర మండలి నిబంధనల ప్రకారం సర్టిఫికెట్లు:

4.1 కేంద్ర విద్యుత్ నియంత్రణ మండలి (పునరుత్పాదక విద్యుత్ ఉత్పాదన కొరకు పునరుత్పాదక విద్యుత్ సర్టిఫికెట్టు గుర్తింపు మరియు జారీ కొరకు నిబంధనలు మరియు షరతులు) నిబంధనలు, 2010 ప్రకారం జారీ చేసిన పునరుత్పాదక విద్యుత్ సర్టిఫికెట్లను బాధ్యత కలిగిన సంస్థ(లు) మండలి ఎప్పటికప్పుడు జారీ చేయు ఆదేశములకు లోబడి సేకరించవలెను.

4.2 బాధ్యత కలిగిన సంస్థ (లు) విద్యుత్ క్రయ విక్రయ కేంద్రంలో కొనుగోలు చేసిన పునరుత్పాదక విద్యుత్ సర్టిఫికెట్లను ఆ సంస్థ(లు) రాష్ట్ర ఏజెన్సీ వద్ద డిపాజిటు చేయవలెను.

## 5. రాష్ట్ర ఏజెన్సీ:

5.1 రాష్ట్ర ఏజెన్సీ, మండలి జారీ చేసిన ఆదేశముల ప్రకారం పనిచేయవలెను మరియు కేంద్ర విద్యుత్ నియంత్రణ మండలి (పునరుత్పాదక విద్యుత్ ఉత్పాదన కొరకు పునరుత్పాదక విద్యుత్ సర్టిఫికెట్టు గుర్తింపు మరియు జారీ కొరకు నిబంధనలు మరియు షరతులు) నిబంధనలు, 2010 ప్రకారం, ఆయా సమయములయందు సవరించబడిన విధంగా, కర్తవ్యములను నిర్వర్తించుట కొరకు కేంద్ర ఏజెన్సీ విధించిన కార్య విధానములకు/నియమములకు అనుగుణముగా వ్యవహరించవలెను.

5.2 పునరుత్పాదక విద్యుత్ కొనుగోలు బాధ్యతను, బాధ్యత కలిగిన సంస్థ(లు) పాటించుటకు సంబంధించి త్రైమాసిక నివేదికను రాష్ట్ర ఏజెన్సీ మండలి నిర్ణీతపరచిన రూపములో మండలికి సమర్పించవలెను. పునరుత్పాదక విద్యుత్తు

కొనుగోలు బాధ్యతను పాటించుటకు సంబంధించి అవసరమైన యెడల సముచిత చర్యను మండలికి సూచించవచ్చును.

5.3 ఈ నిబంధనల క్రింద కర్తవ్యములను నిర్వర్తించినందుకుగాను రాష్ట్ర ఏజెన్సీ కి చెల్లించవలసిన ప్రతిఫలమును, చార్జీలను మండలి, ఎప్పటికప్పుడు, నిర్ణయించవచ్చును.

5.4 రాష్ట్ర ఏజెన్సీ తన కర్తవ్యములను సంతృప్తికరముగా నిర్వహించలేకపోతున్నట్లు మండలి భావించినయెడల, మండలి అట్టి కారణములను వ్రాతపూర్వకముగా నమోదుచేసి, సాధారణ లేక ప్రత్యేక ఉత్తరువుద్వారా, తాను సముచితమని భావించునట్టి ఇతర ఏజెన్సీని రాష్ట్ర ఏజెన్సీగా నియమించవచ్చును.

## 6. సర్టిఫికెట్ల కొరకు అర్హత మరియు రిజిస్ట్రేషను:

పునరుత్పాదక విద్యుత్ వనరుల నుండి విద్యుత్తు ఉత్పాదన చేయుచున్న ఉత్పాదక కంపెనీ [క్యాప్టివ్ విద్యుత్ ఉత్పాదకుడు (సి.పి.పి.) తో సహా] ఈ క్రింది షరతులను నెరవేర్చిన యెడల రాష్ట్ర ఏజెన్సీ నుండి గుర్తింపు పొందుటకు అర్హమై యుండును:

(ఏ) పంపిణీ అనుమతిదారునికి విద్యుత్తు అమ్మకము కొరకు మండలి ఆయా సమయములయందు నిర్ధారించిన ట్యారిఫ్ కు విద్యుత్తును అమ్ముటకు అట్టి విద్యుత్ ఉత్పాదనకు సంబంధించి విద్యుత్తు కొనుగోలు ఒప్పందము ఏదీ లేకుండుట; మరియు

(బి) ఉత్పాదన చేసిన విద్యుత్తును, (i) విద్యుత్ కొనుగోలు సమీకరణ ధరపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోని పంపిణీ అనుమతిదారుకు, లేక (ii) పరస్పర ఒప్పందపు ధరపై గాని లేక విద్యుత్ క్రయ విక్రయ కేంద్రం ద్వారా మార్కెట్ నిర్ధారిత ధరపై గాని ఎవరేని ఇతర అనుమతిదారుకు లేక ఓపెన్ యాక్సెస్ వినియోగదారునికి అమ్ముట.

@గమనిక: (1) ఒక సంవత్సరానికి విద్యుత్ కొనుగోలుకు సమకూర్చిన ధరను నిర్ధారించుటకుగాను, డిస్కమ్ లు దరఖాస్తును ఆ సంవత్సరంలో

ఏప్రియల్ 30వ తేదీ లోపు మండలికి పంపవలెను. మండలి అట్టి దరఖాస్తును అంగీకరించిన నెల లోపు ఆ సంవత్సరానికి విద్యుత్ కొనుగోలు సమీకరణ ధరకు సంబంధించిన ఉత్తరువు జారీ అయ్యే వరకూ, ముందు సంవత్సరంలో విద్యుత్ కొనుగోలు సమీకరణ ధర తాత్కాలిక సమీకరణ ధరగా చెల్లుబాటు కొనసాగవలెను. మండలి, విద్యుత్ కొనుగోలుకు సమీకరణ ధర ఉత్తరువును జారీచేసిన మీదట, తాత్కాలిక విద్యుత్ కొనుగోలు సమీకరణ ధరలో వ్యత్యాసమును తదుపరి రెండు నెలల బిల్లులలో సమానముగా లేక ఆ సంవత్సరమునకు సమీకరణ ధరను మండలి నిర్ధారిస్తూ జారీ చేసిన ఉత్తరువులో నిర్ణయించిన విధంగా సర్దుబాటు చేయవలెను:

అయితే, ఈ నిబంధనలు ఆంధ్రప్రదేశ్ రాజపత్రములో ప్రచురించబడిన తేదీ నుండి 31.5.2012 తేదీ వరకూ వర్తించే విద్యుత్తు కొనుగోలు సమీకరణ ధర యూనిట్ కు రెండు రూపాయలుగా ఉండును. దీనిని గత సంవత్సరం విద్యుత్ కొనుగోలు సమీకరణ జాతీయ తాత్కాలిక ధరగా భావించవలెను.

(2) పైన గమనిక (1) కి సంబంధించిన పి.పి.ఏ.ని ఏ.పి. డిస్కమ్ లు తయారు చేయవచ్చును. సాధారణంగా వారు అనుసరించే ప్రామాణిక పి.పి.ఏ. లను దృష్టిలో పెట్టుకొని అవసరమైన మేరకు తగు విధంగా సవరించి, పైన గమనిక (1) లో తెలిపిన వ్యవహారము కొరకు ఆంధ్రప్రదేశ్ లోని ఎన్.సి.ఇ. డెవలపర్ తో ఒప్పందమును కుదుర్చుకొనవచ్చును.

(సి) క్యాప్టివ్ విద్యుత్ ఉత్పాదకునికి సంబంధించి, రాయితీ రూపంలో/ ప్రోత్సాహక రూపంలో ప్రసారణ లేక వీలింగు ఛార్జీలు, బ్యాంకింగు సదుపాయము మరియు విద్యుత్ సుంకము మాఫీ వంటి ఏవిధమైన ప్రయోజనమును వినియోగించుకొనలేదు లేక వినియోగించుకొనుటకు ప్రతిపాదించలేదు.

@గమనిక: (1) స్వంత వినియోగముతో సహా సి.పి.పి. నుండి ఉత్పాదన చేసిన మొత్తము విద్యుత్తుకు ఆర్.ఇ.సి. లకు అర్హత ఉండును.

(2) ఏదేని అట్టి రాయితీ/ప్రోత్సాహక ప్రయోజనములను సి.పి.పి. వినియోగించుకొనినదా? లేదా? అన్న దానిపై వివాదమును మండలికి పంపవలెను.

## 7. బాధ్యతను నెరవేర్చని యెడల పరిణామాలు:

7.1 బాధ్యత కలిగిన సంస్థ (లు), ఏదేని సంవత్సరంలో ఈ నిబంధనలలోని ఖండము (3)లో తెలిపిన పునరుత్పాదక విద్యుత్ కొనుగోలు బాధ్యతను నెరవేర్చనియెడల, పునరుత్పాదక విద్యుత్తు కొనుగోలు బాధ్యత (ఆర్.పి.పి.ఓ.) లోని యూనిట్ల తగ్గుదల మరియు కేంద్రమండలి నిర్ణయించిన ఒప్పుకొనదగిన ధర ఆధారంగా మండలి నిర్ధారించునట్టి మొత్తమును, రాష్ట్ర ఏజెన్సీచే కల్పించబడి నిర్వహించబడు ప్రత్యేక నిధికి జమచేయవలసినదిగా బాధ్యత కలిగిన సంస్థ (ల) ను మండలి ఆదేశించవచ్చును:

అయితే, ఆ విధంగా ఏర్పాటు చేసిన నిధిని సర్టిఫికెట్ల కొనుగోలుకు లేక మండలి ఆదేశించు విధముగా వినియోగించవలెను:

అంతేకాక, నిధిలో ఉన్న మొత్తముతో, బాధ్యతలను నెరవేర్చుటలో వచ్చిన తగ్గుదల మేరకు అవసరమైన సర్టిఫికెట్లను విద్యుత్ క్రయ విక్రయ కేంద్రము నుండి సేకరించుట కొరకు మండలి, రాష్ట్ర ఏజెన్సీ యొక్క అధికారికి అధికారమీయవచ్చును.

7.2 ఈ నిబంధనలలోని ఖండము (3) లో తెలిపిన బాధ్యతను పాటించుటలో ఏదేని బాధ్యత కలిగిన సంస్థ విఫలమైనప్పుడు, ఖండము (7.1) లోని ఆదేశములను పాటించుటకు అదనముగా ఆ సంస్థ చట్టము యొక్క 142 వ పరిచ్చేధము ప్రకారం మండలి నిర్ణయించిన జరిమానాకు పాత్రమగును.

**8. రద్దు మరియు మినహాయింపు:**

8.1 ఈ నిబంధనలలో ఇతర విధముగా నిబంధించబడితే తప్ప, ది.31.3.2009 న ఓ.పి.నం.16/2008 లో జారీ అయిన పునరుత్పాదక విద్యుత్తు కొనుగోలు బాధ్యత (ఆర్.పి.పి.ఓ.) ఉత్తరువు, ది.6.7.2010న ఓ.పి.నం.10/2010 లో జారీ అయిన ఉత్తరువుల ద్వారా సవరించబడినంత మేరకు రద్దగును.

8.2 అట్లు రద్దయినప్పటికీ, ది.31.3.2009 న ఓ.పి.నం.16/2008 లో జారీ అయిన పునరుత్పాదక విద్యుత్ కొనుగోలు బాధ్యత (ఆర్.పి.పి.ఓ.), ది.6.7.2010 న ఓ.పి.నం.10/2010 లో జారీ అయిన ఉత్తరువుల ద్వారా సవరించబడిన మేరకు రద్దయిన నిబంధనలననుసరించి చేసిన లేక తీసుకొన్న చర్య లేక చేయబడినట్లు అభిప్రాయము కలిగించునట్టి దేనికైననూ న్యాయ సమ్మతమైనది గానూ మరియు చెల్లునదిగాను భావించవలెను.

8.3 అట్లు రద్దయిన ఉత్తరువుల వలన ఏర్పడే హక్కులు మరియు బాధ్యతలను రద్దయిన ఉత్తరువుల మేరకు పరిష్కరించవలెను.

**9. ఇబ్బందులను తొలగించుటకు అధికారము:**

మండలి, తనకు తానుగా గాని, లేక పునరుత్పాదక విద్యుత్ వనరుల నుండి విద్యుత్ ఉత్పాదన చేయుచున్న ఎవరేని వ్యక్తి లేక పునరుత్పాదక విద్యుత్తు కొనుగోలు బాధ్యత (ఆర్.పి.పి.ఓ.) ను నెరవేర్చుటకు చట్టములోని పరిచ్ఛేధము 86 (1) (ఇ) క్రింద ఆదేశించబడిన సంస్థ నుండి అందిన దరఖాస్తుపై, ఈ నిబంధనలను సమీక్షించవచ్చును, చేర్పులు, సవరణలు లేక మార్పులు చేయవచ్చును మరియు ఈ నిబంధనలను అమలుపరచుటలో ఏదేని ఇబ్బందిని తొలగించుటకు సముచితమైన ఉత్తరువులను జారీచేయవచ్చును.

**10. ఇతర విషయములు:**

10.1 ఈ నిబంధనలో ఉన్నదేదియూ, న్యాయము చేయుటకు లేక మండలి కార్య ప్రక్రియను దురుపయోగము కాకుండా చూచుటకు అవసరమైన ఉత్తరువులను

జారీచేయుటకు మండలి అధికారమును పరిమితముగా లేక ఇతర విధమైన ప్రభావమును చూపునదిగా భావించరాదు.

10.2 కొన్ని విషయాలలో ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా, మండలి వ్రాత పూర్వకంగా తెలియజేసే కారణాలనుబట్టి, అట్టి విషయాలలో వ్యవహరించుటకు అవసరము లేక ఉపయుక్తమని మండలి భావించిన యెడల, ఈ నిబంధనలకు వ్యతిరేకముగా ఉన్నప్పటికినీ, చట్టపు నిబంధనలకు అనుగుణముగా ఉన్న ఒక కార్యవిధానమును అనుసరించుటకు ఈ నిబంధనలలో ఉన్నదేదియూ మండలిని నివారించదు.

**(మండలి ఉత్తరువు మేరకు జారీ చేయబడినది)**

**హైదరాబాదు,** **ఎమ్.డి. మనోహర రాజు,**

**21.3.2012** **మండలి కార్యదర్శి**

**గమనిక:** నిబంధన యొక్క ఈ తెలుగు అనువాదము ప్రజా సౌకర్యం నిమిత్తం చేసిన స్వేచ్ఛానువాదము మాత్రమే. అధికారిక పాఠం కాదు.